ప్రజల మాట ప్రగతి బాట

# శేరిలింగంపల్లి నియోజకవర్గం

## ఆర్ట్ గ్యాలరీలో చిత్ర ప్రదర్శన



ప్రదర్శనలోని చిత్రాలను తిలకిస్తున్న దృశ్యాలు

కొండాపూర్, అక్టోబర్ 27 : మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో శుక్రవారం చిత్రకారుడు వెంకట్ రాములు జోగు ఏర్పాటు చేసిన సోలో చిత్ర ప్రదర్శన 'టూ సర్కిల్స్' ప్రారంభమయింది. ప్రారంభోత్సవానికి ప్రముఖ చిత్రకారుడు చిప్ప సుధాకర్, దేవులపల్లి హనుమంతరావు, శంకర్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం ప్రదర్శనలో ఉంచిన చిత్రాలను తిలకిస్తు, వాటి వివరాలను చిత్రకారుడు వెంకట్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రదర్శనలో 30 చిత్రాలను అక్టోబర్ 31వ తేదీ వరకు సందర్శకుల కోసం ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి



అమరవీరుల వారోత్సవాల్లో బైక్ ర్యాలీలో పాల్గొన్న బెటాలియన్ అధికారులు, సిబ్బంది

కొండాపూర్, అక్టోబర్ 27 : ప్రజల రక్షణ, శాంతి భద్రతలు కాపాడడంలో అమరులైన పోలీసు అమరవీరుల త్యాగాలు చరిత్రలో నిలిచిపోతాయని కొండాపూర్ పోలీసు బెటాలియన్ అదనపు కమాండెంట్ కే సుబ్రహ్మణ్యం అన్నారు. అమరవీరుల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం కమాండెంట్ సీ సన్నీ ఆధ్వర్యంలో బెటాలియన్ అధికారులు, సిబ్బందితో కలిసి బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల రక్షణ, శాంతి, భద్రతల పరిరక్షణకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోలీసులు ముందుకు సాగుతున్నారన్నారు. విధి నిర్వహణలో అమరులైన అమరవీరుల త్యాగాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ వీ నరసింహస్వామి, ఎం రహమాను, డీ సత్యనారాయణ దాస్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 4నుంచి చందానగర్ వేంకటేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు



వేంకటేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలకు స్వాత్మానందేంద్ర స్వామికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న కమిటీ సభ్యులు

కొండాపూర్, అక్టోబర్ 27 : చందానగర్‌లోని విశాఖ శ్రీ శారదా పీఠ పాలిత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలకు శుక్రవారం విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామిని బ్రహ్మోత్సవ కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. నవంబర్ 4వ తేదీ నుంచి 9వ తేదీ వరకు 6 రోజుల పాటు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని కమిటీ ప్రతినిధులు తెలిపారు. దీంతో పాటుగా నవంబర్ 1వ తేదీన భూవరాహ స్వామి ద్వితీయ వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి కృపాకటాక్షలు పొందాలని కోరారు.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT COURTS: AT LB NAGAR**
**O.S No. 1051/ 2022**
Between:
State Bank of India
SME Centre Secunderabad, Ist Floor, Administrative Office, Patny Centre, Secunderabad-03
Rep. by its Chief Manager ...Plaintiff
And
M/s.Thirupathaiah Enterprises and another ...Defendants
To
1. M/s.Thirupathaiah Enterprises Rep. By its B.Thirupathaiah Plot No.231, New Hafeezpet, Hyderabad-500 049
2. Mr. B. Thirupathaiah, S/o B. Srishailam Plot No.231, New Hafeezpet, Hyderabad-500049
Please take notice that the above named plaintiff instituted the above suit against both of you for recovery of Rs 13,60,630-00 Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 06-11-2023at 10.30 AM. In default of your appearance the suit will be heard and decided in your absence.
By order of the Court.
**Sd/- D.K. Lakshmi Kumari, Advocate**
Flat No.304, Manikanta Paradise Apart. Dwarakanagar, Phase-II, Uppal, Hyderabad-39. Cell No. 9948868080
Counsel for Plaintiff

# బీఆర్ఎస్‌తోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం

- **ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ**
- **పార్టీ మహిళామణులతో ఆత్మీయ సమావేశం**



హఫీజ్‌పేట్‌లోని యూత్ కాలనీలో మహిళామణులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ

మాదాపూర్, అక్టోబర్ 27: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని యూత్ కాలనీలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో శుక్రవారం పార్టీకి చెందిన మహిళ సోదరీమణులతో పాటు ఆయన సతీమణి శ్యామలదేవితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళా పక్షపాతి అని, మహిళలు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. మహిళల కొరకు ఆసరా పించన్లు, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఒంటరి మహిళలకు పింఛన్లు, కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా వంటి పథకాలతో పాటు అందరికి సన్న బియ్యం, ఆసరా పెన్షన్‌ల పెంపు, దివ్యాంగులకు పెన్షన్‌ల పెంపు, నిత్య పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరలతో మహిళలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రూ 400 లకే గ్యాస్ సిలిండర్‌ను అందించడం వంటి గొప్ప పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితి రూ. 15 లక్షలకు పెంచడం అందరికి శుభ పరణామమని చెప్పారు. అర్హులైన పేద మహిళలకు లక్ష బెడ్ రూంలను అందించి, జీవన భృతికి ప్రతి నెల రూ. 3వేలను అందించడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిస్తే రానున్న ఐదు ఏండ్లలో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలో ముందస్తు ప్రణాళికగా వివరించడం జరిగిందన్నారు. మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తు బడ్జెట్‌ను పెంచడం, మైనార్టీలకు జూనియర్ కళాశాలలను అప్‌గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో దోహదపడనున్నట్లు చెప్పారు. శేరిలింగంపల్లిలో ఇప్పటి వరకు రూ. 9 వేల కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీకే మా మద్దతు ..**

శేరిలింగంపల్లిని అన్ని విధాల అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీకే దక్కుతుందని మహిళలు అన్నారు. మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. శేరిలింగంపల్లిలో మహిళామణులందరు బీఆర్ఎస్ వైపే ఉంటారని, మా పూర్తి మద్దతు ఇచ్చి అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని గాంధీకి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్‌తోనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి జరగడం ఖాయమన్నారు. 10 ఏండ్ల పాలనలో 60 ఏండ్లకు పైగా అభివృద్ధి చేఇసన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్‌ను బలపరిచి, ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి మద్దతుగా ప్రచారం, ఆత్మీయసమ్మేళనాలు**



గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల అత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

శేరిలింగంపల్లి, అక్టోబర్ 27: శేరిలింగంపల్లిలో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరవేసి ఎమ్మెల్యేగా అరెకపూడి గాంధీని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. శుక్రవారం ఖాజగూడలోని గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ ముఖ్యనాయకుల అత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల నాయకత్వంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ దిశగా అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. డివిజన్‌లో జరిగిన అభివృద్ధిని ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా అరెకపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. డివిజన్ అధ్యక్షులు రాజు నాయక్, మాజీ అధ్యక్షుడు చెన్నంరాజు, సీనియర్ నాయకులు గణేశ్ ముదిరాజ్, శ్రీనుపటేల్, విజయ భాస్కర్‌రెడ్డి, రాగం జంగయ్య యాదవ్, సతీష్ ముదిరాజ్, శంకరి రాజు ముదిరాజ్, రమేశ్ గౌడ్, అకుల యాదగిరి, జగదీష్, మహిళ నాయకురాలు అంజమ్మ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



చందానగర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న విప్ సతీమణి శ్యామల దేవి, కార్పొరేటర్ మంజుల

**ఇంటింటి ప్రచారంలో విప్ సతీమణి శ్యామల దేవి**

కొండాపూర్, అక్టోబర్ 27 : సంక్షేమ పాలన బీఆర్ఎస్ తోనే సాధ్యమని ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ సతీమణి శ్యామల దేవి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆమె చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డితో కలిసి చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్నారని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి గాంధీని భారీ మెజార్టీతో గెలుపు ఖాయమన్నారు. ప్రజల కోసం నిరంతరాయంగా పనిచేసే నాయకుడికి వారి ఆశీస్సులు తప్పక ఉంటాయన్నారు. ఎన్నికల కోసం టూరిస్టుల్లా వస్తున్న ప్రతిపక్ష పార్టీ లీడర్ల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఎవరెన్ని మాయ మాటలు చెప్పిన శేరిలింగంపల్లి ప్రజలు గాంధీ వెంటే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

# సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం

జవహర్‌నగర్, అక్టోబర్ 27 : అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో సమస్యాత్మక ప్రాంతాలు కట్టుదిట్టం చేశామని, పాత నేరస్తులను ఇప్పటికే బైండోవర్ చేశామని, ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని జవహర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం అన్నారు. శుక్రవారం జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్నికలు నిర్వహించే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సీతారాం ఆదేశాల మేరకు ఎస్సైలు, సెంట్రల్ ఫోర్స్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఆటుపోట్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేశామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. దేవేందర్‌నగర్ ప్రాథమిక పాఠశాల, నోబుల్‌స్కూల్, ఏకలవ్య పాఠశాల, దేవేందర్‌నగర్, గబ్బిలాల్‌పేట, వైఎస్ఆర్ నగర్, బీజేఆర్‌నగర్, మల్లిఖార్జున్‌నగర్, సంతోష్‌నగర్, సుక్కమ్మకుంట, శ్రీరామ్‌నగర్, మార్వాడీలేన్, మల్కారం, డ్వాక్రాభవన్, అరుంధతినగర్, యాప్రాల్‌లోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు లక్ష్మణ్, అనిల్‌కుమార్ యాదవ్, అనిల్‌కుమార్ రెడ్డి, సెంట్రల్ ఫోర్స్, పోలీసులు పాల్గొన్నారు.